నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం 13 మార్చి 2023



జోగిపేట ల్యాండ్‌మార్క్

1863లో క్లాక్‌టవర్ నిర్మాణం

లోపల పాలరాతి గాంధీ విగ్రహం

పూర్వం రోజూ ఫిరంగుల మోత







నవతెలంగాణ-జోగిపేట

అత్యంత అద్భుతమైన నాణ్యతతో, అధునాతన సాంకేతిక నైపుణ్యంతో జోగిపేట పట్టణ నడిబొడ్డున క్లాక్‌టవర్ నిర్మాణానికి పురుడు పోసుకుంది. రానురాను జోగిపేట పట్టణానికి ల్యాండ్ మార్క్‌గా అవతరించింది. ఉమ్మడి మెదక్ జిల్లాలోనే జోగిపేట క్లాక్‌టవర్ (మధ్య రంగం)కు విశిష్ట గుర్తింపు ఉంది. 1863లో అప్పటి ఐదో నిజాం నవాబ్ అఫ్జలుద్దౌలా జోగిపేట గ్రామానికి నాలుగు వైపులా ఉన్న ద్వారాలకు మధ్యలో ఈ క్లాక్ టవర్ నిర్మించారు. 82,698 చదరపు మైళ్ల వైశ్యాలంతో పంచకోణ ఆకతిలో గల ఈ క్లాక్ టవర్ అన్ని ప్రదేశాలకు కనిపించే విధంగా వంద అడుగుల ఎత్తులో నిర్మించారు. ఈ టవర్ చివరి భాగంలో అప్పట్లో ప్రజల సౌకర్యార్థం గడియారాలు ఏర్పాటు చేశారు. ఈ గడియారాలు ఏర్పాటు చేయటంతో క్లాక్ టవర్ అని పేరు వచ్చింది. గ్రామానికి మధ్యలో నిర్మించడంతో మధ్యరంగం నేటికీ పిలవడబడుతుంది. ఈ టవర్ పైభాగం వరకు మెట్లు నిర్మించారు. ఈ టవర్ నలువైపులా గడియారాలు ఏర్పాటు చేశారు. దీనిని ఐదో నిజాం నుంచి ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ వరకు గడియారాల నిర్వహణ బాధ్యత నిర్వహించారు.

ప్రజల దైనందిన జీవితాలకు గడియారాలు స్పెషల్

క్లాక్‌టవర్‌కు నలువైపులా నాలుగు గడియారాలను ఏర్పాటు చేశారు. ప్రతిరోజూ ఉదయం 4 గంటలకు గడియారం ద్వారా వచ్చే శబ్దంతో చుట్టుపక్కల ఉన్న 24 గ్రామాల ప్రజలు నిద్రలేని వారి దైనందిన కార్యక్రమాల్లోకి వెళ్లేవారని పూర్వీకులు చెబుతుంటారు. అంతేకాకుండా మధ్యాహ్నం 12 గంటలకు వచ్చే శబ్దంతో భోజనం, రాత్రి 8 గంటలకు నిద్రకు ఉపక్రమించేవారని చరిత్ర చెబుతుంది. గడియారాల గంటలమోత పరిసర ప్రాంతాల్లో ప్రతిధ్వనించేదని దీనిని బట్టి సమయం ఎంతైందో తెలుసుకొని ప్రజలు తమ కార్యకలాపాలు కొనసాగించేవారు. సమయం సూచించటానికి ప్రజలకు వినిపించే విధంగా ఫిరంగులు పేల్చేవారు. రోజుకు మూడుసార్లు ఫిరంగులు పేల్చుతూ ప్రజల దైనందిన జీవితంలో వారి పనులను గుర్తు చేసేవారు. సమయం తెలుసుకోవటం కోసం ఎంతో సహాయకారిగా ఉన్న ఈ గడియారాల నిర్వహణ కోసం నిజాం నవాబులు ప్రత్యేక శ్రద్ధ కనబరిచేవారు.

పాలరాతి గాంధీ విగ్రహం

రాజస్తాన్ నుంచి ఏకశిలతో(పాలరాయితో) ప్రఖ్యాత కళాకారులతో తయారు చేసిన క్లాక్‌టవర్ లోపలి భాగంలో తెల్లటి పాలరాతి మహాత్మాగాంధీ విగ్రహాన్ని డిసెంబర్ 30 1953లో ప్రతిష్ఠించారు. ఈ అద్భుత ఘట్టానికి జోగిపేట పట్టణానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఎమ్మెల్యే బస్వ మాణయ్య నాంది పలికారు. అప్పట్లో విగ్రహాన్ని అప్పటి కలెక్టర్ సతీమణి రేణుకాఛటోపాధ్యాయ ఆవిష్కరించారు.

గంట గంటకు మోగేది

మధ్యరంగానికి (క్లాక్‌టవర్)కు నాలుగు దిక్కులు ఉన్న గడియారాలు గంట గంటకు మోగేవి. గడియారాలు మోగిన క్షణాలను గుర్తు చేసుకుంటూ, మధ్యరంగానికి ఉన్న గడియారం ఆధారంగానే గ్రామ ప్రజలు తమ పనులు చేసుకునేవారు. కొందరు వ్యవసాయ పనులకు, కొందరు ఇతర పనులను చేసుకునేవారు. స్వాతంత్ర్య సమర యోధుడు, ఎమ్మెల్యే బస్వ మాణయ్య హయాంలోనే కొనసాగింది. కాలక్రమేనా మధ్యరంగంలోని గడియారాలు పనిచేయకుండా పోయాయి. క్లాక్‌టవర్ మాత్రం చరిత్రకు నిలయంగా మారింది.





స్థానిక ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ చొరవతో..

చారిత్రాత్మకమైన క్లాక్‌టవర్‌కు ఉన్న గడియారం మళ్లీ మోగితే చూడాలన్న ఆసక్తిని స్థానికులు ఆకాంక్షించారు. లక్షల రూపాయల ఖర్చుతో కూడుకున్నది కావడంతో అటువైపుగా ప్రజాప్రతినిధులు, వ్యాపారులు ఆలోచించడం లేదు. స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ గెలిచిన కొంత కాలం తర్వాత గడియారాలను రిపేరు చేయించాలని స్థానికులు ఆయన దష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన హైదరాబాద్ ప్రాంతం నుంచి గడియారం కంపె నీకి చెందిన వారిని పిలిపించి ప్రతిపాదనలను కూడా సి ద్ధం చేయించి, గడియారాలను బాగు చేయించారు.

జాతిరత్నాలు సినిమాతో..

వైజయంతి మూవీస్ సినిమా బ్యానర్‌పై స్వప్న అశ్వనీదత్ నిర్మాతగా తెరకెక్కించిన జాతిరత్నాలు సినిమా షూటింగ్ ఎక్కువ భాగం జోగిపేట క్లాక్‌టవర్, పరిసర ప్రాంతాలలో చిత్రీకరించారు. క్లాక్‌టవర్, జోగిపేట పేరు రాష్ట్ర వ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. సినిమాలో హీరో జోగిపేటకు చెందిన వ్యక్తి నటించడంతో ప్రచారం బాగా అయ్యింది. పలుసార్లు జోగిపేట పేరు ప్రస్తావించడంతో 2, 3 మాసాలు జోగిపేటలోనే ఉండి సినిమా షూటింగ్ చేశారు. సినిమా రిలీజ్ తర్వాత క్లాక్‌టవర్‌కు బాగా గుర్తింపు లభించింది. ఇతర ప్రాంతాలకు చెందినవారు సైతం క్లాక్‌టవర్‌ను చూడడానికి వస్తుంటారు. ప్రతిరోజు సెల్ఫీ ఫొటోలు కూడా దిగుతూనే ఉంటారు.

సినిమాలకు నిలయం జోగిపేట

హైదరాబాద్‌కు జోగిపేట ప్రాంతం దగ్గరగా ఉండడంతో సినీ ప్రముఖులు జోగిపేట వైపు చూస్తున్నారు. వైజయంతి మూవీస్ పెద్ద బ్యానర్ పై జాతి రత్నాలు సినిమా నిర్మాణం ఇక్కడే జరిగి పెద్ద హిట్ కావడంతో సిని లోకం ఇటువైపు దారులు వెతుకుతున్నారు. ఈ ప్రాంతంలో మంచి మంచి లొకేషన్లు ఉన్నాయి. రాజుల కోటలు, బురుజులు, క్లాక్ టవర్, పెద్ద చెరువులు.. గలగల పారే సెలయేరులు, అందోలు నియోజకవర్గ మొత్తం సింగూరు కాల్వ నీరు, చారిత్రక దేవాలయాలు అనేకం ఉన్నాయి.

సినిమా నిర్మాణాలకు అనువైన చోటు



జోగిపేట ప్రాంతంలో సినిమాలు నిర్మించేందుకు అనేక లొకేషన్లు ఉన్నాయి. ఇక్కడ నిర్మించిన జాతి రత్నాలు పెద్ద హిట్టు కావడంతో జోగిపేటకు మంచి పేరు వచ్చింది. ఆ తర్వాత ఫస్ట్ డే ఫస్ట్ షో, ఏయ్ బుజ్జి నీకు నేను, గోమంతా సినిమాలు నిర్మితమయ్యాయి. వెబ్ సిరీస్లో, కూడా నిర్మితమయ్యాయి. స్థానికులకు అవకాశాలు వస్తున్నాయి. స్థానికులు కూడా సినిమా వాళ్లకు పూర్తిగా సహకరిస్తున్నారు. సినిమా రంగాన్ని ఇక్కడికి సాధారంగా ఆహ్వానిస్తున్నాం.

– ప్రేమ్ కుమార్,
జాతి రత్నాలు సినిమా ఆర్టిస్టు, జోగిపట

నేటి పంచాయతీ కార్మికుల ధర్నాను జయప్రదం చేయండి



సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ

నవ తెలంగాణ-మెదక్‌టౌన్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ఈ నెల 13వ తేదీన జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కే.నరసమ్మ పిలుపునిచ్చారు. నాలుగు నెలల నుండి గ్రామపంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలను చెల్లించకుండా వెట్టిచాకిరీ చేయించుకుంటోందన్నారు. జిల్లాలో పని చేస్తున్న కార్మికులకు అన్ని మండలాలలో యూనిఫామ్, సబ్బులు, నూనెలు ఇవ్వకుండా గ్రామపంచాయతీ కార్మికులకు అన్యాయం చేస్తోందన్నారు. రోజు గ్రామాలలో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలంటే ఏమి తిని పనులు నిర్వహించాలో ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉందని ప్రశ్నించారు. గ్రామ పంచాయతీ కార్మికులుగా పనిచేసే సిబ్బంది అంతా నెలవారీగా వచ్చే వేతనాల మీదే ఆధారపడి ఉండేవారని తెలిపారు. వారికి వేరే ఆర్థిక వనరులు ఏమీ లేవని తెలిపారు. నాలుగు నెలల బకాయి ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాలో జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

మానవ హక్కుల పరిరక్షణ జిల్లాధ్యక్షుడిగా శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-బెజ్జంకి



మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లాధ్యక్షుడిగా మండల పరిధిలోని గాగిల్లపూర్ గ్రామానికి చెందిన అన్నాడి శ్రీనివాస రెడ్డి నియమితులయ్యారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్రాధ్యక్షుడు దబ్బేటి శ్రీనివాస్ రావు శనివారం శ్రీనివాసరెడ్డికి నియమాకపత్రం అందజేశారు. జిల్లాధ్యక్షుడి నియామకానికి సహకరించిన మానవ హక్కుల పరిరక్షణ జాతీయ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు శ్రీనివాస రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవ తెలంగాణ-దౌల్తాబాద్



ఆదివారం మండల పరిధిలోని కోనాపూర్ గ్రామ సర్పంచ్ పంచమి స్వామి ఆధ్వర్యంలో చెరువులు నిండి మత్తడి దూకిన సందర్భంగా రైతులతో కలిసి సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజిరెడ్డి, గ్రామ అధ్యక్షుడు చిట్కుల్లా స్వామి, ఆజా మాజీ సర్పంచ్ పంచమి బాల్ నర్సయ్య, మహిపాల్, బుచ్చగౌడ్, యాదగౌడ్, రమేష్, స్వామిగౌడ్, రాజు, బాలస్వామి, అంజయ్య రైతులు పాల్గొన్నారు.

పశు మిత్రులకు కనీస వేతనం ఇవ్వాలి

పశుమిత్ర వర్కర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసు మాధవి డిమాండ్

నవ తెలంగాణ-సిద్దిపేటఅర్బన్



పశు మిత్రలకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ అనుబంధ పశు మిత్ర వర్కర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసు మాధవి ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాసు మాధవి ముఖ్యతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో డీ.ఆర్.డి.ఏ ద్వారా ట్రైనింగ్ ఇచ్చి వారిని పశు సవర్ధక శాఖకు అప్పగించిందన్నారు. పశు సంవర్ధకశాఖకు – పశు పోషకులకు మధ్య పశు మిత్రలు వారధిగా వ్యవరస్తున్నారని తెలిపారు. వీరికి కనీస, గౌరవ వేతనం లేకుండా వెట్టిచాకిరీ చేయించుకోవడం దారుణమన్నారు. ఒకవైపు పశుసంవర్ధక శాఖ నుండి డబ్బులు ఇవ్వకపోగా మరోవైపు రైతుల నుండి డబ్బులు అడుక్కోవాలని చెప్పడం దారుణం అన్నారు. వీరిని శ్రమదోపిడీకి గురి చేస్తూ శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గ్లౌజులు, మాస్కులు, మెడికల్ కిట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పశు మిత్రలందరికి ఏఐ ట్రైనింగ్ ఇవ్వాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో పోరాటాల నిర్వహిస్తామన్నారు. అందుకు పశు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన జిల్లా కమిటీ ఏర్పాటు చేసుకున్నారు. గౌరవాధ్యక్షులుగా దాసరి కళావతి, అధ్యక్షులుగా పి శారద, ఉపాధ్యక్షురాలిగా బి. లావణ్య, ప్రధాన కార్యదర్శిగా పి. లావణ్య, సహాయ కార్యదర్శిగా బి.లక్ష్మి, కోశాధికారిగా ఎం.సౌజన్య, కమిటీ సభ్యులుగా రేణుక, అరుణ, లత, విజయ, రేఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పద్మశాలి సమాజం నూతన అధ్యక్షుడిగా రచ్చ సిద్దు


నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు పద్మశాలి సమాజం ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రచ్చ సిద్దు, ఉపాధ్యక్షులుగా దాసరి శ్రీనివాస్, కోశాధికారిగా ఆకుబత్తిని రాము, ప్రధాన కార్యదర్శిగా పోతన మహేష్, సహాయ కార్యదర్శిగా అరగొండ శశి, యువజన సంఘం అధ్యక్షులుగా దాసరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా దీకొండ భాను, ప్రధాన కార్యదర్శిగా పోతన వినోద్, కోశాధికారిగా కారంపూరి రాజేశ్, కార్యవర్గ సభ్యులుగా బింగి రవీందర్, చిప్ప శ్రీధర్, కారంపురి శ్రీనివాస్, మల్లేశం, మహేశ్, దాసరి రాజు, దార్న హరిప్రసాద్, బొజ్జ శ్రీనివాస్, తాటికొండ ఆంజనేయులు కిషోర్, చందు, పవన్ ను ఎన్నుకున్నారు. అనతంరం సమాజం పెద్ద మనషులు కారంపూరి శంకరయ్య, దాసరి రామలింగం, రవికుమార్, సాదుల ఆత్మరాములు, చంద్రశేఖర్ సమక్షంలో సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

గుండె పోటుతో హమాలీ కార్మికుడి మృతి

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం భారత రాష్ట్ర సమితి కార్మిక సంఘానికి చెందిన హమాలి కార్మికుడు చుంచు ఎల్లయ్య(62) గుండె పోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న భారత రాష్ట్ర సమితి కార్మిక సంఘం నాయకులు, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి నివాళులర్పించి,మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకుడు నర్ర ఐలయ్య,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాలనర్సయ్య,కొమురవెల్లి దేవస్థానం కమిటీ మాజీ చెర్మన్ ముస్త్యాల కిష్టయ్య,మాజీ ఉప సర్పంచ్ మంచాల కొండయ్య,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ డిమాండ్
- భూములు దక్కే వరకూ పోరాటం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ డిమాండ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సంగారెడ్డిలో రెండో రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేక చోట్ల ప్రభుత్వ స్థలాలు ఉన్నాయని, వాటిని గుర్తించి పేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా వ్యాపారం చేయడం సరైందికాదన్నారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న డబేల బెడ్ రూములను వెంటనే పూర్తి చేయాలన్నారు. 50 ఏండ్లుగా పేదలు కిరాయి ఇండ్లల్లోనే నివసిస్తున్నారని తెలిపారు. పాలకులు పేదలకు కనీసం 120 గజాల ఇంటి స్థలం కేటాయించకపోవడం దారుణమన్నారు. పేదలు సుమారు 50 ఏండ్ల నుంచి అద్దె ఇండ్లల్లో ఉండి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సరిగా పనులు లేక ఇంటి కిరాయి చెల్లించలేక పిల్లలను సైతం సరిగ్గా చదివించలేకపోయారని చెప్పారు. దీనికి తోడు పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెరుగుదలతో నిత్యావసర ధరలు అమాంతంగా పెరిగాయన్నారు. దీంతో బతకడమే కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధరల మీద ధరలు పెంచుతూ మరింత భారాలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం గ్యాస్ బండ ధర రూ.450 నుంచి 1200 రూపాయల వరకు పెంచడంతో పాటు డీజిల్, పెట్రోల్, కూరగాయలు, పప్పులు ఉప్పులు, నూనె, కారం ధరలు పెంచుతూ పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు జీఓలను సవరించాలన్నారు. పెద్దలకు రాయితీలు కల్పిస్తూ పేదలపై భారాలు మోపుతున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ జిల్లాలో బలవంత భూ సేకరణ ఆపాలన్నారు. జిల్లాలో పేదల దగ్గర అసైన్మెంట్ భూములను తీసుకుంటూ బడా వ్యాపారులకు కట్టబెడుతూ ప్రభుత్వం వ్యాపారం చేస్తోందన్నారు. 2013 చట్టాన్ని అమలు చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అసైన్మెంట్ భూములను పేదలకు ఇవ్వాలన్నారు. పట్టణాల్లో అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు, భూములు దక్కే వరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే.రాజయ్య, నరసింహారెడ్డి, జి.సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు నరసింహులు, మహిపాల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఈడీ, సీబీఐలతో ప్రతిపక్షాలను అణచివేయడమే నరేంద్రమోడీ పాలన

కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-కొమురవెల్లి



ఈడీ, సీబీఐలను అడ్డుపెట్టి రాష్ట్రాలలోని ప్రతిపక్షాలను అణచివేయడమే కేంద్రంలోని నరేంద్రమోడీ పాలనకు నిదర్శనమని పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. ఆదివారం కొమురవెల్లి మల్లన్నను దర్శించుకుని మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాము దేవాలయాలను అభివృద్ధి చేస్తుంటే ఇతర పార్టీలు దేవుళ్లతో రాజకీయాలు చేస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని దేవాలయాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. ఇలా మాట్లాడితే ఇంట్లో కుటుంబ సభ్యులు సహితం సహించలేరన్నారు. ఇప్పటికైనా తన ప్రవర్తన మార్చికోవాలని హితావు పలికారు. ఈడీ విచారణకు ఎమ్మెల్సీ కవిత ఉదయం ఎలా మొక్కవోనిధైర్యంగా వెళ్లిందో 9 గంటల విచారణ తరువాత అలాగే బయటకు వచ్చారని తెలిపారు. ఒక మహిళపై 9 గంటలు విచారణ చేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్‌కు త్యాగాలు చేయడం, కేసులు ఎదురు కోవడం కొత్తేమీ కాదన్నారు. దేశంలో ప్రతిపక్షాల గొంతు నొక్కి ప్రజా స్వామ్యాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఖూనీ చేస్తోందన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో 2009లో కేంద్ర రైల్వే మంత్రిగా ఉన్న లాలూప్రసాద్ యాదవ్ కొడుకు తేజస్వి యాదవ్‌ను, ప్రతిపక్ష నాయకులను నరేంద్రమోడీ ప్రభుత్వం కక్షగట్టి ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. త్వరలో రాబోయే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నుంచే బీజేపీ పతనం మొదలైతుందన్నారు. ఇటీవల మహారాష్ట్రలో రూ.100 కోట్లు పెట్టి ఎమ్మెల్యేలను కొన్నారని పేపర్లో పెద్ద పెద్ద వార్తలు వస్తే వాటిపై మణి ల్యాండరింగ్ కేసులు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. దేశంలో సంపన్నులకు ఒక న్యాయం ప్రజల కోసం శ్రమించే నాయకులకు మరో న్యాయమా అని ప్రశ్నించారు. దేశంలోని ఆదానీ, అంబానీలపై ఎన్నో ఆరోపణలు వచ్చి ప్రపంచవ్యాప్తంగా సంచలనమైనా వాళ్లను పట్టించుకోవడమే ఇందుకు నిదర్శనమ్నారు. ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ దేశవ్యాప్తంగా మహిళా కోసం పోరాటం చేస్తే ఈడీ దాడులు చేయిస్తున్నారని తెలిపారు. ఇదెక్కడి ప్రజాస్వామ్య పాలనో అర్థం కావడం లేదన్నారు. రానున్న ఎన్నికలలో బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ భిక్షపతి, జడ్పీటీసీ సిద్దప్ప, ధర్మకర్తలు కందుకూరి సిద్దిలింగం, సౌజన్య రెడ్డి, బుచ్చిరెడ్డి, గిరిధర్ పలువురు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో దళితులపై పెరిగిన దాడులు

కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్

నవతెలంగాణ- సంగారెడ్డి



'ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో తొమ్మిదేళ్లుగా కొనసాగుతున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రెట్టింపుస్థాయిలో దాడులు పెరిగాయి. ఈ దాడులను సామాజిక ప్రజాసంఘాలు ఐక్యతతో ప్రతిఘటనకు సిద్ధం కావాలి. ఇందుకోసం ఈ నెల 14న చలో హైదరాబాద్ కార్యక్రమానికి కదిలి రావాలి' అని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.నర్సింలు పిలుపునిచ్చారు. ఆదివారం కేవీపీఎస్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని ప్రజాసంఘాల కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్, నర్సింలు మాట్లాడుతూ హిందుత్వ ఎజెండాను అమలు చేస్తూ దేశంలో అలజడులకు ఆర్ఎస్ఎస్ కుట్రలు చేస్తోందన్నారు. ఓవైపు కార్పొరేట్లకు ఎర్ర తివాచీ పరుస్తూ మరోవైపు తన మతోన్మాద దుశ్చర్యలతో పేదల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తోందన్నారు పేదలపై మోయలేని భారాలు మోపుతోందన్నారు. దేశవ్యాప్తంగా ఈ తొమ్మిదేళ్ల బీజేపీ పరిపాలనలో దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీలను టార్గెట్‌గా చేసుకొని రెట్టింపుస్థాయిలో దాడులు చేస్తోందన్నారు. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడు 40,072 దాడుల సంఘటనలు జరిగితే 2021 సంవత్సరం నాటికి అవి 50,900 సంఘటనలకు పెరిగాయన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా దాడులు, హత్యలు, అత్యాచారాలు జరగడంతో నాగరిక సమాజం సిగ్గుతో తలదించుకుంటోందన్నారు. ఈ దాడుల నుంచి రక్షణ పొందటానికి 1989 సంవత్సరంలో వచ్చిన ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని ప్రభుత్వాలు పనిగట్టుకొని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. ఈ క్రమంలో 2018 సంవత్సరంలో ఈ చట్టాన్ని రద్దు చేయడానికి కేంద్రంలోని బీజేపీ సర్కార్ సుప్రీంకోర్టు ద్వారా ఇచ్చిన తీర్పును దేశవ్యాప్తంగా దళితులలో వచ్చిన ఆగ్రహంతో ఈ చట్టం రక్షించబడిందన్నారు దాడుల సంఘటనలు జరిగినప్పుడు పోలీస్‌స్టేషన్‌లో 41 సీఆర్పీసీ ప్రకారం స్టేషన్ బెయిల్ మంజూరు చేస్తూ మరిన్ని దాడులకు కారణమవుతోందన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు పి అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు, మాజీ జిల్లా కార్యదర్శి విద్యాసాగర్,నాయకులు మహేష్,బాబురావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై ఏప్రిల్ 5న చలో ఢిల్లీ: వ్యకాస

నవ తెలంగాణ-సంగారెడ్డి



బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా పాలకుల నిర్లక్ష్యం వలన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సీఐటీయూ పిలుపులో భాగంగా స్థానిక కేవలం కిషన్ భవన్లో వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ మాట్లాడుతూ కార్మిక కర్షక సమస్త ప్రజానీకానికి వ్యతిరేకంగా బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందన్నారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం దేశంలో అధికారంలో ఉండే అర్హత లేదన్నారు. కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తూ ఉన్నారన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మికుల జీవితాలతో ఆటలాడుతున్నారన్నారు. ప్రభుత్వానికి కార్మికుల సత్తా చాటాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని గొప్పలు చెప్పిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, నేడు రైతు వ్యతిరేక చట్టాల్ని తీసుకువస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారని అన్నారు. రైతులు రైతు చట్టాలుకు వ్యతిరేకంగా పోరాటం చేసి, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచారన్నారు. ఉపాధి హామీ చట్టానికి కేంద్రంలో ప్రతి సంవత్సరం నిధులను తగ్గిస్తూ ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను తన అనుయాయులకు కారు చౌకగా కట్టబెట్టి, ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తూ, పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యావసర సరుకుల ధరలు పెంచుతూ సమస్త ప్రజలపై భారాలు మోపుతున్నారన్నారు. సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. రామచందర్ ఎం.నర్సింలు జిల్లా ఉపాధ్యక్షులు ఏసోబు, చంద్రన్న, కుమార్, జిల్లా కమిటీ సభ్యులు సుజాత, శ్రీనివాస్, రాజు, శ్రీకాంతు, ఎం.రాజు, రమేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

మంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఈ నెలల 20న హుస్నాబాద్‌లో నిర్వహించే మంత్రి కేటీఆర్ సభను విజయవంతం చేయాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలో ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ముఖ్య కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయనీ అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి కాబోతుందన్నారు. సోషల్ మీడియా ద్వారా బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. దేశంలో బీజేపీకి ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ పార్టీ నేనని అన్నారు. బిజెపి సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఉన్న సంక్షేమ కార్యక్రమాలను బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా దేశ వ్యాప్తంగా కేసీఆర్ అమలు చేస్తారని అన్నారు. వెనుకబడిన హుస్నాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిద ని అన్నారు.రైతుబంధు రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంటు, ఆసరా పెన్షన్ల ద్వారా సంక్షేమాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఒకవైపు అభివృద్ధి మరొకవైపు సంక్షేమంతో అన్ని రంగాలలో సీఎం కేసిఆర్ భారతదేశంలోతెలంగాణ




రాష్ట్రాన్ని ముందుంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాజిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, ఎంపీపీలు లకావత్ మానస సుభాష్, మాలోతు లక్ష్మి బీలు నాయక్, వివిధ మండలాల అధ్యక్షులు వంగ వెంకట్రామిరెడ్డి, పెసరు సాంబరాజు, వివిధ గ్రామాల సర్పంచ్ లు , ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఎస్ఎఫ్ ఆర్మీ జవాన్ మృతి

నవతెలంగాణ-దుబ్బాక రూరల్: దుబ్బాక మండలం పెద్ద చికోడ్ గ్రామంలో విషాదం నెలకొంది. మధ్యప్రదేశ్‌లోని భూపాల్ బార్డర్‌లో విధులు నిర్వర్తిస్తున్న దుబ్బాక మండలం పెద్ద చికోడ్ గ్రామానికి చెందిన బీఎస్ఎఫ్ జవాన్ బొంగురం మహేందర్ రెడ్డి(24) అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. మహేందర్‌రెడ్డి మరణవార్తతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబీకులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పెద్ద చికోడ్ గ్రామానికి చెందిన బొంగురం లత శ్రీనివాస్‌రెడ్డి దంపతులు వ్యవసాయం చేసుకుంటూ మరో పక్కజాతరలో జిలేబీలు తయారీ చేసి అమ్ముకుంటు కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. వీరికి కుమారుడు మహేందర్, కుమార్తె లావణ్య సంతానం. వీరిద్దరిని ఎంతో కష్టపడి క్రమశిక్షణగా పెంచి పెద్దచేశారు. పిల్లలే జీవితం అంటూ బతుకుతున్నారు. కూతురు హైదరాబాద్లో ఉన్నత చదువులు చదువుతోంది. కుమారుడు మహేందర్‌రెడ్డి బాల్యం నుండి క్రమశిక్షణగా పెరిగి, లచ్చపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి, ఇంటర్ వరకు చదివాడు. దుబ్బాకలో డిగ్రి పూర్తి చేసి ఉన్నత చదువులకు పెద్దపల్లిలో డిప్లొమా కోర్స్ నేర్చుకుంటూ మరో పక్క ఆర్మీకి ప్రిపేర్ అయ్యాడు. డిప్లొమా అనంతరం భారత సైన్యంలో తన సేవలను అందించాలనే తపనతో ఆర్మీ ఎంట్రెన్స్ రాసి ఆర్మీ సెలక్షన్‌కి ఎంపికయ్యాడు. కరోనా ముందు ఆర్మీకి అబ్బాయి 20 సంవత్సరాలకే ఆర్మీ ఉద్యోగం సాధించడంతో తల్లిదండ్రులు సంతోషించారు. తర్వాత మధ్యప్రదేశ్‌లోని భూపాల్ బార్డర్ వద్ద ఉన్న బీఎస్ఎఫ్ జవాన్ క్యాంపులో దాదాపు 2 ఏళ్లుగా శిక్షణ పొంది అక్కడే విధులు నిర్వహిస్తున్నాడు. శనివారం రాత్రి మహేందర్ రెడ్డి తన తండ్రి శ్రీనివాస్ రెడ్డితో 9:30 వరకు ఫోన్లో సంభాషించాడు. తండ్రితో తనకు జ్వరం వచ్చిందని 2,3 రోజులుగా అనారోగ్యంగా ఉన్నానని మాట్లాడగా వెంటనే ఇంటికి రమ్మని చెప్పాడు. ఆరోగ్యం జాగ్రత్తగా బిడ్డ అని చివరగా శ్రీనివాస్ మాట్లాడాడు. ఐతే ఎం జరిగిందో తెలియదుగానీ ఆదివారం తెల్లవారుజామున మహేందర్‌రెడ్డి మృతి చెందాడని మధ్యప్రదేశ్ నుండి ఫోన్లో కుటుంబీకులకు సమాచారం





అందింది. చేతికందని కొడుకు మరణ వార్తతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. మహేందర్ రెడ్డి ఆకస్మిక మృతి వెనుక కారణం, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మహేందర్ రెడ్డి మరణ వార్త తెలియగానే ఎంపీటీసీ రాం రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు కొత్త కిషన్ రెడ్డి,లక్ష్మీ నారాయణ, సంఘం ప్రభాకర్,స్నేహితులు, గ్రామస్తులు ఆ కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. జవాన్ మహేందర్ రెడ్డి పార్థివ దేహం రేపు స్వగ్రామానికి చేరుకుంటుందని, ప్రభుత్వ లాంఛనాలతో మహేందర్ అంత్యక్రియలు జరగనున్నట్లు సమాచారం.

పలు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-నారాయణఖేడ్

మండలంలోని సంజీవన్‌రావుపేట్ గ్రామానికి చెందిన పీఈటీ దుర్గాప్రసాద్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కాంజీపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు చందర్ కుమారుడి వివాహ విందు కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీటీసీ భూపాల్, పీఏసీఎస్ ఛైర్మెన్ ఊర్మిళ రాంరెడ్డి, గ్రామవార్డ్ సభ్యులు సాయిలు, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు పోచయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దస్తయ్య, మల్లేష్ తదితరులు ఉన్నారు.

టీ వరల్డ్ షాప్ ప్రారంభోత్సంలో రాహుల్ కిరణ్



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని బుదేరా శివారులో గల తాజ్ దాబా సమీపంలో టీ వరల్డ్ షాప్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, డీఐసీసీఐ సౌత్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ రాహుల్ కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శైలజ శివ శంకర్, జెడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మంతూరి శశికుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి.మల్లేశం, మునిపల్లి సర్పంచ్ రమేష్ యువ నాయకుడు కార్తీక్, విట్టల్, అరుణ్ కుమార్, మల్లేశం, సంగ ఎ ˆేష్, మునిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సింలు, సర్పంచ్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వెయిట్ లిఫ్టింగ్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడిగా పులిమామిడి రాజు

నవతెలంగాణ-సదాశివపేట

తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ పెద్దలు జై శివకుమార్, ఒలంపిక్ అసోసియేషన్ ఎండి వెంకటేశం, తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు డి.సాయిలు ఆధ్వర్యంలో జిల్లా వెయిట్ లిఫ్టింగ్ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పిఎంఆర్ డెవలపర్ కౌన్సిలర్ పులిమామిడి రాజును ఎన్నుకొని ధృవపత్రం అందజేశారు. ఉపాధ్యక్షులుగా సాతాని శ్రీశైలం, పి రమేష్. సత్యనారాయణ, జనరల్ సెక్రటరీగా గొల్ల దశరథ్, కోశాధికారిగా నాగేష్, జాయింట్ సెక్రటరీగా అనిల్, చాపల వెంకన్న, నల్ల సాయికుమార్, కార్యవర్గ సభ్యులుగా సాయి కిరణ్, సంగన్న, హరీష్, హేమలతలు ఎన్నికయ్యారు. అనంతరం పులిమామిడి రాజును తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ సంగం రాష్ట్ర కమిటీ పెద్దలు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఎన్నుకునందుకు ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామ స్థాయిలో ఉన్న ప్రతీ ఒక్క యువతేజాలను బయటకు తెచ్చే ప్రయత్నం చేస్తానన్నారు. ప్రత్యేక ఆహ్వానితులు రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ లు హాజరయ్యారు.



హకీకా సెర్మనీలో పాల్గొన్న మహమ్మద్ తన్వీర్

నవతెలంగాణ-జహీరాబాద్

బీఆర్ఎస్ మొగుడంపల్లి మండల నాయకులు మహమ్మద్ కుతుబుద్దీన్ మనుమడు మహమ్మద్ నవాబ్ హాకిక సెర్మనీలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ సభ్యులు మహమ్మద్ తన్వీర్ పాల్గొని.. కుటుంబ సభ్యులను శుభాకాంక్షలు తెలిపారు. శనివారం రాత్రి పట్టణంలోని రాయల్ కోర్ట్ కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా జరిగిన హకీకా సెర్మనీలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులతోపాటు వివిధ పార్టీల నాయకులు, వివిధ సంఘాల నాయకులు, అధికారులు పాల్గొని కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. నాయకులు రామకృష్ణారెడ్డి, దశరథ్‌రెడ్డి, చిరంజీవి, సురేందర్ రెడ్డి, మహమ్మద్ అయుబ్, బాబి, వహీద్, ఎజాస్ పాషా, మహబూబ్ అలీ, సిఐ గిరి ప్రసాద్, షబ్బీర్ భాయ్, తాజూద్దీన్, మహమ్మద్ రఫీ ఉద్దీన్ ,అక్రమ్, అబ్దుల్లా, జహంగీర్, మోతీరాం, బిజీ సందీప్ తదితరులు పాల్గొన్నారు.



టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా

నవతెలంగాణ-మునిపల్లి

టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మునిపల్లి మండలంలోని కంకోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. సాయి ఫార్మా కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాబ్ మేళాలో అర్హులైన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్టు సాయి ఫార్మా ప్రతినిధులు వెంకటేష్ తెలిపారు. మునిపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు శైలజ, జెడ్పీటీసీ సభ్యురాలు మీనాక్షి, సర్పంచ్ విశ్వనాథం, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి కుమార్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లక్ష్మణ్ గోపాల్ పాల్గొన్నారు.



రాయికోడ్‌లో ఘనంగా బోనాలు

నవతెలంగాణ-రాయికోడ్

మండల కేంద్రమైన రాయికోడులో గల శ్రీ రుక్మిణీ పాండురంగ దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం గ్రామంలోని పురవీధుల గుండా మహిళలు బోనాలు ఊరేగింపు కార్యక్రమం చేశారు. తదనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కాగా ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ నారాయణ పంతులు, సర్పంచ్ కేదార్నాథ్, నాయకులు విట్టల్, తుకారం, పండరి, పెంటయ్య, కృష్ణ, గణేష్, నర్సింలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



పేదింటికి నీలం మధు సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని మంగంపేట్ గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ మచుకూరి పెంటయ్యకు ఇటీవలే చేయి విరిగింది. ఈ విషయాన్ని స్థానిక ఎన్ఎంఆర్ యువసేన ప్రతినిధులు బీఆర్ఎస్ రాష్ట్ర నేత నీలం మధు ముదిరాజ్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన వెంటనే స్పందించి రూ.5000 సాయాన్ని స్థానికులు గణేష్, లక్ష్మణ్, రాములు కృష్ణ, ఎన్.ఎం.ఆర్ యువసేన సభ్యులతో బాధిత కుటుంబానికి అందజేయించారు.

హరితహారం హారీ..

- కాలిబూడిదవుతున్న మొక్కలు
- పట్టించుకోని అధికారులు
- ఇటీవలే హెచ్చరించిన కలెక్టర్.. తీరుమార్చుకోని యంత్రాంగం

నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం అధికారులు నిర్లక్ష్యం మూలంగా నీరుగారిపోతోంది. నాటిన మొక్కలను సంరక్షించకపోవడంతో కొన్నిచోట్ల పశువులకు మేతవుతుంటే.. మరికొన్ని చోట్ల అగ్నికి ఆహుతై బూడిదవుతున్నాయి. ఇంత జరుగుత ˆన్నా అధికారులు మాత్రం స్పందించకపోవడం గమనార్హం.

హరితహారంలో భాగంగా జాతీయ రహదారి 65పై ఇరువైపులా సుమారు 15 నుంచి 15 ఫీట్ల వ్యవధిలో డబుల్ లేయర్ మొక్కలను నాటారు. అయితే ఆ చెట్ల మధ్యలో పెరిగిన పిచ్చిగడ్డిని తొలగించకపోవడంతో.. ఆ దారి గుండా





వెళ్లే వాళ్లు చుట్టలు కాల్చి పడేయడంతో మొక్కలన్నీ కాలీ బూడిదయ్యాయి. లక్షల రూపాయలు అగ్నికి ఆహుతి అవ ుతున్నాయి. అర్బన్ పార్క్‌కు కూత వేటు దూరంలో ఘటనా జరగడం గమనార్హం. ఇటీవలే ఝరాసంగం మండలానికి వెళ్లే రోడ్డుపై ఎండిన, విరిగిన మొక్కలను పరిశీలించిన కలెక్టర్.. ఉపాధి హామీ సిబ్బం దిని విధుల నుంచి తొలగించి, ఎంపీడీవో, ఈవోపీఆర్‌లకు కూడా షోకాజ్ నోటీ సులు ఇచ్చిన విషయం విధితమే. అయినప్పటికీ అధికా రులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాధనం వృథా అవుతున్నా అధికా రులు పట్టించుకోకపోవడం సరికాదని స్థానికులు మండిప డుతు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే చెట్లకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేకా కుండా మొక్కల మధ్య ఉన్న పిచ్చిగడ్డిని తొలగించాలని కోరుతున్నారు.

అందరి ఆమోదయోగ్యంతోనే సమస్యల పరిష్కారం



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బృందావన్ టీచర్స్ కాలనీలో నెలకొన్న డ్రయినేజీ, రోడ్డు సమస్యను అందరి ఆమోదయోగ్యంతోనే పరిష్కరిస్తామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు ఆదివారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ కాలనీలో పర్యటించారు. బృందావన్ టీచర్స్ కాలనీ అంతర్గత రహదారుల గుండా మురుగు నీటి కాలువ నిర్మించేందుకు అధికారులు నిర్ణయించగా, కాలనీ వాసులు ఇందుకు అభ్యంతరం తెలిపారు. ఈ మేరకు కాలనీ వాసులతో సమావేశమైన ఎమ్మెల్యే.. ఎవరికి ఇబ్బందులు తలెత్తకుండా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతోపాటు త్వరలోనే సిసి రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. అనంతరం జయలక్ష్మినగర్ లో నిర్మిస్తున్న కట్ట మైసమ్మ దేవాలయం, రాఘ వేంద్రకాలనీ ఎల్లమ్మ దేవాలయాల నిర్మాణ పనులను పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్‌చైర్మన్ నరసింహగౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీని జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న నిర్వహించ తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజా సంఘాలు పిలుపునిచ్చాయి. సంగారె డ్డిలోని సుందరయ్య భవన్‌లో సీఐటీయూ, రైతుసంఘం, వ్యకాస ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభు త్వం గత ఎనిమిదేండ్లుగా పెట్టుబడిదారులకు అనుకూల ంగా నిర్ణయాలు తీసుకుంటూ పేదలపై భారాలు వేస్తున్నద న్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా మార్చి పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్నదని ఆరోపించారు. మోడీ ప్రభుత్వ కార్పొరేట్ సంస్థల అనుకూల విధానాల వల్ల కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బ తింటున్నాయన్నారు. రైతాంగానికి కనీసం మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ.. బడ్జెట్లో నిధులు తగ్గించి వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. ప్రజలపై విపరీతంగా భారాలు మోపుతూ పేదల నడ్డి విరుస్తున్నదన్నారు.ఈ కార్మిక, రైతాంగ, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేనప ట్టనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమంలో లక్షలాది మంది కార్మికు లు, రైతులు, వ్యవసాయ కూలీలు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. నర్సింలు, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు యాదవరెడ్డి, నాయకులు రాజయ్య, యాదగిరి నరసింహ రెడ్డి, నాగేశ్వరరావు, రామచందర్ శ్రీనివాస్, నరసయ్య, రాజు, అశోక్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలు కుటుంబానికి రూ.10 వేల సాయం



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని వైఎస్ఆర్ కాలనీలో నివసిస్తున్న షేక్ హుస్సేన్ భార్య రషీత బేగం వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి.. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. అయితే ఆమె చికిత్స కోసం సుమారు రూ.2 లక్షల పైచిలుకే ఖర్చు అయింది. వారిది పేద కుటుంబం కావడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని తెల్సుకున్న బీజేపీ నాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి.. మృతురాలి కుటుంబానికి సంతాపం తెలుపుతూ తనవంతు సాయంగా రూ. 10 వేల ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కుల మతాల కతీతంగా ఆపదలో ఉన్న ప్రతీ ఒక్కరినీ తాను ఆదుకుంటానని తెలిపారు. అంతేకాకుండా బాధిత కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసానిచ్చారు.



హామీల అమలు కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ-సదాశివపేట

ఎన్నికల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలిచ్చిన హామీల అమలు కోసం ప్రతీ ఒక్కరూ పోరాటాలకు సిద్ధమవ్వాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పి.వినోద పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయ ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పేదలకు ఎన్నో ఆశలు చూపించి రాష్ట్ర ప్రభుత్వం రెండోసారి అధికా రంలోకి వచ్చిందని.. అయితే గతంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. ఎన్నికలకు ఇకే సంవత్సరం మిగిలి ఉన్నదని.. ఇచ్చిన హామీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. గతంలో ఇచ్చిన హామీలన్నింటి అమలుకు సమరశీల పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ పరిస్థితి కూడా ఇలాగే ఉన్నదని.. కేంద్రంపై రాష్ట్రం, రాష్ట్రంపై కేంద్రం నిందలు వేసుకుని కాలయాపన చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సతకలి దత్తు స్వామి, శంకరప్ప మహబూబ్ అలీ, యాకుబ్ అలీ, పూలమ్మ సంధ్యారాణి, లక్ష్మి, రజియా బేగం, సుల్తానా పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి సేవా సమితి ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని అన్నారంలో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మండల ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామంలోని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఈ శిబిరానికి వచ్చి ఉచితంగా పరీక్షించుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్,సర్పంచ్ మేడిప ల్లి మురళి, వార్డు సభ్యులు సంఘం శేఖర్ గౌడ్, డి లక్ష్మణ్, నరహరి నాయకులు చీమల గోవర్ధన్ రెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

సంక్షేమం, అభివృద్ధిలో దూసుకెళ్తున్న రాష్ట్రం



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్ఎంఆర్ సేవా నిర్వహణ కార్యాలయాన్ని, చలివేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. మూడోసారి కేసిఆర్ ముఖ్యమంత్రి కావడంతోపాటు దేశంలోనే సునామీ సృష్టించే విధంగా బీఆర్ఎస్‌ను ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రజలకు సేవ చేసేందుకు తాను ఎప్పుడూ ముందుంటానన్నారు. కౌన్సిలర్ గుండ్ల మహేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,గంతి శంకర్, లోకేష్ బాబు, తలారి కృష్ణ, ఖదీర్, శ్రీను, ప్రసాద్, నారిన్, రాకేష్, నాని, బాల్ రాజ్, నారాయణ, దిలీప్, శ్రీను, ధనంజయ, మన్నే రాములు, బాల్‌రాజ్, మహేష్, రవి, శ్రీకాంత్, నారాయణ రెడ్డి,వెంకటేశ్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జూట్ బ్యాగులు పంపిణీ



నవతెలంగాణ-హత్నూర


మండలంలోని నస్తీపూర్ గ్రామంలో వెలుగు గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలో ఉన్న 20 గ్రామ సంఘాలకు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేసినట్టు గ్రామ సంఘం అధ్యక్షురాలు మహమ్మదీ బేగం అన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సామాజిక కార్యక్రమాల్లో భాగంగా గ్రామంలో ఆడపిల్ల పుడితే గ్రామ సంఘం మరియు గ్రామ అభివృద్ధి కమిటీ ద్వారా నిధులను సేకరించి ఆ ఆడపిల్ల తల్లి పేరు మీద బాలిక సమృద్ధి యోజన పథకం ద్వారా మొదటి నెల వేయి రూపాయలు అకౌంట్ ఓపెన్ చేసి జమ చేస్తున్నామన్నారు. ఆడపిల్ల పుడితే ఇంటికి మహాలక్ష్మి వచ్చినట్లు అని భావించాలని ఆడపిల్ల భారం కాదని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆలోచనతో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ కల్పన, విఓఏ ప్రవీణ్, గ్రామాభివృద్ధి కమిటీ కార్యదర్శి పెంటయ్య, గ్రూప్ లీడర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ

3

మెదక్

సోమవారం 13 మార్చి 2023



పౌరుషానికి మారుపేరు చత్రపతి శివాజీ



నవతెలంగాణ-టేక్మాల్

హిందూ ధర్మాన్ని భారతదేశ పౌరుషాన్ని సామంత రాజులకు దేశ విదేశాలకు చాటి చెప్పిన పరాక్రమవంతుడు ,చత్రపతి శివాజీ అని తంప్లూర్ సర్పంచ్ ఆకుల సంగయ్య అన్నారు. అలాంటి మహానుభావుని విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం మన గ్రామం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. టేక్మాల్ మండలం తంపులూరు గ్రామంలో ఆదివారం చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగయ్య, ఎంపీటీసీ భూమయ్య, నాయకులు మల్లేశం, బాలరాజ్, రమేష్, సంతోష్, అశోక్, సాయిలు, రజాక్, లక్ష్మయ్య శేఖర్, రాజు, సంగమేశ్వర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

అప్పుల బాధ భరించ లేక వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ -పాపన్నపేట : అప్పుల బాధ భరించలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పాపన్నపేట మండల పరిధిలోని నాగ్సాన్ పల్లి లో శనివారం రాత్రి చోటు చేసుకుంది. పాపన్నపేట ఎస్సై విజయ్ కుమార్ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నాగ్సన్ పల్లి గ్రామానికి చెందిన బత్తుల ప్రభాకర్ (42) కూలి పనులు చేసుకుంటూ కుటుంబంతో సహా సొంత గ్రామంలో జీవనం సాగిస్తున్నాడు. ఆర్థిక పరిస్థితి బాగాలేక మెదక్ పట్టణానికి చెందిన పెద్ద లక్ష్మి, చిన్న లక్ష్మి వద్ద రూ.10 వేలను గతంలో అప్పు తీసుకున్నాడు. అవి ఇప్పుడు మిత్తి తో సహా రూ.85 వేలు అయ్యాయి. వీటితోపాటు గజ్వేల్‌కు చెందిన పూజ వద్ద రూ.40 వేలను అక్టోబర్ 22న అప్పు తీసుకువచ్చాడు. అవి కూడా తీర్చకపోవడంతో పూజ ఇటీవల ప్రభాకర్‌ను గజ్వేల్ కు తీసుకెళ్లి నాలుగు రోజులపాటు పని చేయించుకుని వదిలిపెట్టారు. అప్పు ఎలా తీర్చాలో తెలియక ప్రభాకర్ మదన పడసాగాడు. దీంతో ప్రభాకర్ భార్య మన్నెమ్మ ఈ నెల 9వ తేదీన డబ్బులు తీసుకురావడానికి అని అతని మరిది రాజు వద్దకు వెళ్ళింది. మానసికంగా కృంగిపోయిన ప్రభాకర్ ఈ నెల 11న శనివారం రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రభాకర్ కుమారుడు విజయ్ తల్లికి ఫోన్ చేసి చెప్పాడు. మృతుడి భార్య మణెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయకుమార్ వివరించారు.

బస్టాండ్ లేక ప్రయాణికులకు ఇబ్బందులు





నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మండల కేంద్రంలో బస్టాండ్ కట్టించాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ అధికారులు పాలకులు ఎవరు పట్టించుకోవడం లేదనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో బస్టాండు లేక ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మండలమేర్పడి దాదాపు ఆరు సంవత్సరాలు దాటినప్పటికీ ఇప్పటికీ నిజాంపేట మండల కేంద్రంలో బస్టాండ్ లేకపోవడం చాలా బాధాకరం. బస్సులను రోడ్డుపైనే నిల్పడంతో ఎన్నో ప్రమాదాలకు గురవుతున్నారు. నిత్యం వందల మంది ప్రయాణికులు దూర ప్రాంతాలకు ప్రయాణం చేస్తుంటారు. హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, సంగారెడ్డి లాంటి నగరాలకు ప్రయాణం చేస్తారు. కానీ ప్రయాణికులు కూర్చోవడానికి స్థలం లేక రోడ్డుపైనే నిలబడే పరిస్థితి ఏర్పడిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ పిల్లలు, కాలేజీ విద్యార్థులు, సిద్దిపేట, రామాయంపేట, మెదక్ పట్టణాలకు కాలేజీలో చదువుకోవడానికి వెళుతుంటారు. ఆడపిల్లలు ఎండలో వానలో కూడా రోడ్లపై నిలబడుతుంటే అధికారులకు ప్రజాప్రతినిధులకు కనికరం లేదా? అంటూ మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే నిజాంపేట మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

అధికారుల్లో స్పందన కరువు

కొండేరు ప్రభాకర్, నిజాంపేట



బస్టాండ్‌కు ఖాళీ స్థలం ఉన్నప్పటికీ అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించడం లేదు. దాదాపు 20 సంవత్సరాల నుంచి అధి కారులకు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మండల కేంద్రంలో బస్టాండు నిర్మించాలి.

ఇబ్బందులు పడుతున్నాం

బాగాగౌడ్



మండల కేంద్రంలో బస్టాండ్ లేక చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. మూత్రశాలలు లేక మరుగుదొడ్లు లేక ఎక్కడికి వెళ్లాలో తెలియలేని పరిస్థితి నెలకొంది. బస్టాండ్ స్థలం కూడా కబ్జాలకు గురయ్యే ప్రమాదం ఉందని వెంటనే ప్రభుత్వం స్పందించి బస్టాండ్ నిర్మించాలని కోరుకుంటున్నాను..

లక్ష్యాన్ని ఎంచుకొని చదవాలి

జూనియర్ సైకాలజిస్ట్ కిషోర్ కుమార్



నవతెలంగాణ-టేక్మాల్

విద్యార్థులు క్ష్యాన్ని ఎంచుకొని చదవాలని జూనియర్ సైకాలజిస్ట్ కిషోర్ కుమార్ సూచించారు. మండలంలోని ధనురా జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆదివారం 10వ తరగతి విద్యార్థులకు జూనియార్ సైకాలజిస్ట్ కిషోర్ కుమార్‌తో ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉదయం ఐదు గంటలకే లేచి చదవడం ద్వారా బాగా గుర్తుంటుందన్నారు. విద్యార్థులు మొబైలు టీవీలు పరీక్ష ల సమయంలో వాడొద్దని సూచించారు విద్యార్థులు సులువైన విషయం నుంచి కఠిన విషయాలు చదవాలని సూచించారు. రాత్రిపూట భోజనం చేయగానే 30 నిమిషాలు నడవాలని విద్యార్థులకు వివరించాడు. అదేవిధంగా చదివిన విషయాలను పునఃచ్చరణ చేసుకొని, వాటిని అవగాహన చేసుకోవాలని చదివే జవాబును కొన్ని గుర్తులుగా పెట్టుకోవాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు ముఖ్యంగా ఈ సమయంలో నాన్ వెజ్ మసాలా వంటి పదార్థాలు తీసుకోవద్దన్నారు. తొందరగా జీర్ణం అయ్యే కూరగాయలు , పండ్లు లాంటివి పదార్థాలు తీసుకోవాలని నీరు ఎక్కువగా త్రాగాలని విద్యార్థులు చదువుకునే స్థలంలో వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఏకాగ్రత కోసం ధ్యానం వ్యాయామం లాంటివి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవయ్య, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ శాంతయ్య, సర్పంచ్ గౌతమ్, శ్రీకాంత్, లింగమయ్య విద్యార్థులు పాల్గొన్నారు

రాజరాజేశ్వరి కల్యాణ మహోత్సవం



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలో పురాతనమైన రాజరాజేశ్వరి కళ్యాణ మహోత్సవం ఆదివారం ఆలయ కమిటీ నిర్వాహకులు నందకిషోర్ రామ్ కిషన్ రావు ఆధ్వర్యంలో పూజారులు గిరీశ్వర్ శర్మ, వెంకట శర్మ ఘనంగా నిర్వహించారు రాజరాజేశ్వరి స్వామి అభిషేకం లలిత పారాయణం శివపార్వతుల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు శివపార్వతుల కల్యాణంలో దంపతులు కూర్చొని ప్రత్యేక అర్చన గావించారు లోక కళ్యాణార్థం కోసమే అభిషేకాలు దేవతామూర్తుల కల్యాణోత్సవం నిర్వహించడం జరిగిందని ఆలయ నిర్వాహకులు నందకిషోర్ తెలిపారు. లోకం సుభిక్షంగా ఉండి రానున్న రోజుల్లో వర్షాలు సమృద్ధిగా కురిసి సిరిసంపదలతో తులతూగాలని రాజరాజేశ్వరి అమ్మవారికి మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్ రావు, రాజేశ్వరరావు, జెండర్ అధ్యక్షురాలు ముక్తాబాయ్, మాజీ ఎంపీటీసీ జగ్గ అశోక్ గౌడ్, జగ్గ శంకర గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం చారి, మరికొంతమంది ఉన్నారు

చేపలు పట్టేందుకు వెళ్ళిన వ్యక్తి నీట మునిగి మృతి

అంసానిపల్లి చౌదరి చెరువులో ఘటన



నవతెలంగాణ-కొల్చారం

చేపలు పట్టేందుకు వెళ్ళిన ఓ వ్యక్తి ప్రమాదవశత్తు నీట మునిగి మృతి చెందిన సంఘటన కొల్చారం మండలం అంసానిపల్లి గ్రామ శివారులోని చౌదరి చెరువులో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అంసానిపల్లి గ్రామానికి చెందిన గొల్పల పొట్టి వెంకటి (58) వృత్తిరీత్యా చేపలు పట్టేందుకు గ్రామ శివారులోని చౌదరి చెరువులోకి వెళ్ళాడు. చేపలకు వల వేస్తున్న క్రమంలో ఆకస్మాత్తుగా ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న కొల్చారం ఏఎస్ఐ తారా సింగ్ ఘటన స్థలానికి చేరుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నట్లు తెలిపారు.

తొండి సంజయ్ నోరు జాగ్రత్త



నవతెలంగాణ-టేక్మాల్

తొండి సంజయ్ నోరు జాగ్రత్త, మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని టేక్మాల్ మాజీ సర్పంచ్ భక్తుల వరలక్ష్మి అన్నారు. బండి సంజయ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు కేసు నమోదు చేయాలని ఆదివారం మహిళలతో కలిసి ఆమె టేక్మాల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై లింగంకు వినతిపత్రం అందజేశారు అనంతరం ఆమె మాట్లాడారు అబద్ధాలు మాట్లాడుతూ పబ్బం గడిపే బండి సంజయ్‌కు మహిళలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర నాయకురాలు పట్ల మల్లిక, కల్పన, టేక్మాల్ సర్పంచ్ సుప్రజ, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప నాయి కోటి భాస్కర్ అశోక్ లు ఉన్నారు.

కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్‌ను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-కొండపాక : కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ కనీస వేతనాలను పెంచి పర్మినెంట్ చేయాలని సిద్దిపేట జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కొండపాక మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల నాన్ టీచింగ్ వర్కర్స్‌కు యూనియన్ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేజీబీవీలలో కనీస వేతనాలు అమలు చేయకుండా నిర్లక్ష్య వహిస్తుందని తక్షణమే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ.26 వేలకు పెంచాలని, పిఎఫ్, ఈఎస్ఐ, గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తానన్న కేసీఆర్ ప్రభుత్వ హామీని కేజీబీవీలలో కూడా అమలు చేయాలని వారిని పర్మినెంట్ చేయాలని కోరారు. చట్టబద్ధ హక్కులు లేకుండా కార్మికులు పనిచేస్తున్నారని వీరికి భద్రతతో కూడిన హక్కులు కల్పించాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకపోవడంతో పని భారం పడి తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, అప్ గ్రేడ్ అయిన పాఠశాలలో అదనపు సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎంలకు వారంలో మూడు రాత్రి డ్యూటీలు వేయడాన్ని రద్దు చేయాలని, 2వ ఎఎన్ఎంలను నియమించాలని, ప్రతి స్కూల్‌కు ఒక వెహికల్ ని, హాస్టల్‌కు ఫైర్ సేఫ్టీని ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తుందని, వీరిని రెండో పౌరులుగా చూస్తున్నారని, ఇది తగదని, శ్రమకు తగిన వేతనం, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలియజేశారు. తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ శ్రీలత, యాదమ్మ, శోభ ,యశోద, కనక లక్ష్మి ,పద్మ పాల్గొన్నారు

తెలంగాణ ప్రభుత్వ హయాంలో దేవాలయాలకు మహర్దశ

నవతెలంగాణ-మర్కుక్



తెలంగాణ ప్రభుత్వ హయాంలో దేవాలయాలకు మహర్దశ సందర్భించుకుందని ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన మర్కుక్‌లో పెద్దమ్మ ఉత్సవాలలో భాగంగా హజరై ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, గ్రామ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, బావానందపూర్ సర్పంచ్ పుట్ట రాజు, ఉపసర్పంచ్ జగదీష్ ,వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కటకం ప్రవీణ్ చారి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి, మొర్సు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు టి. అజయ్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ఎల్.నర్సింలు, పాపోల్ల రాజు, సంజీవరెడ్డి, అచ్చంగారి అశోక్, ముదిరాజ్ సంఘం నాయకులు దండు సత్తయ్య, పుట్ట అంజనేయులు, లింగ సత్యనారాయణ, తీగుల్ల స్వామి, లింగ బాస్కర్, మహేష్, భరత్, సాయి, రమేష్, నవీన్, సంజీవులు తదితరులున్నారు.

గ్రామ దేవతలకు ఆలయాల వద్ద పూజలు

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని దామరకుంట గ్రామంలో గత 4 రోజుల నుంచి గ్రామదేవతలకు పండుగలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం గ్రామం నడి ఒడ్డున ఉన్న గడి మైసమ్మ ఆలయం వద్ద డప్పు చప్పుడ్లతో జమిడిక మోతలతో, శివశక్తుల నృత్యాలతో, పోతురాజుల విన్యాసాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామం చుట్టూ సర్వు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసిల పోరం మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్, గ్రామ సర్పంచ్ మాదరి గాయత్రి బాలనర్సయ్య, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబు యాదవ్, మాదరి గాయత్రి బాలనర్సయ్య,బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు బి.మహేష్ యాదవ్, మాజీ సర్పంచ్ పత్తి వెంకటేష్, నాయకులు పత్తి నర్సింలు యాదవ్,సంతోష్ యాదవ్, రమేష్ యాదవ్, సాయికుమార్ గౌడ్, తదితరులున్నారు.

అర్ధరాత్రి.. మద్యం కల్తీ..!

- చాకచాక్యంగా మూతలు తొలగించి కల్తీ చేస్తున్న వైనం
- కొల్చారం మండలంలో రెండు వైన్స్ షాపులు
- రాత్రి10 దాటిన తర్వాత వైన్స్ షాపుల్లోనే మద్యం కల్తీ
- తీవ్రమైన తలపోటుకు గురవుతున్న మద్యం ప్రియులు

నవతెలంగాణ- కొల్చారం

కల్తీ మద్యం అమ్మకాలు మండలంలో జోరుగా సాగుతున్నాయి. పలువురు వైన్ షాపుల యజమానులు మద్యాన్ని కల్తీ చేసి సొమ్ము చేసుకుంటూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. కొల్చారం మండలంలో రెండు వైన్స్ షాపులు ఉన్నాయి. అందులో రాత్రి వేళ మద్యం కల్తీ చేస్తున్నట్లు సమాచారం. కల్తీ మద్యాన్ని అరికట్టడంలో ఎక్సైజ్ శాఖాధికారులు విఫలం చెందారనే విమర్శలు ఇప్పటికే వెల్లువెత్తుతున్నాయి. ఒక్కో వైన్ షాపు నుంచి రూ.10 వేల చొప్పున ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్లు తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మండలంలో అత్యధికంగా అమ్ముడుపోయే బ్రాండ్లలో చీప్‌లిక్కర్ కలుపుతున్నారని, కొన్ని వైన్స్‌ల్లో నీళ్ల కలిపి మద్యం విక్రయాలు జరుపుతున్నారని సమాచారం. రాత్రి 10 గంటల తర్వాత ఏకంగా వైన్స్ షాపుల్లోనే మద్యం కల్తీ చేస్తున్నారని తెలుస్తుంది. మద్యం సీసాల పైన సీళ్లు ఉండగానే చాకచాక్యంగా మూతలు తొలగించి అందులో కొంత మద్యాన్ని తీసి దానిని మరో సీసాలో



పోస్తున్నారని, వాటిల్లో చీప్‌లిక్కర్ కలిపి మళ్లీ యథావిధిగా షాపుల్లో పెట్టి మద్యం ప్రియులకు విక్రయిస్తున్నట్లు సమాచారం. కల్తీ మద్యం ద్వారా ఆయా షాపుల యజమానులు రోజుకు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు ఆదాయం పొందుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. కల్తీ మద్యం వల్ల మద్యం ప్రియులు తీవ్రమైన తలపోటుకు గురవుతున్నారు. ఎసిడిటీ, కాళ్లు, చేతులు విపరీతంగా లాగడం వంటి అనారోగ్య సమస్యల బారిన పడుతున్న సందర్భాలున్నాయి. కల్తీ మద్యం విక్రయాలపై ఇప్పటి వరకు టాస్క్‌ఫోర్స్ ఎక్సైజ్ అధికారులు దాడులు జరిపిన సందర్భాలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు. వారిని వైన్స్ షాపుల యజమానులు మచ్చిక చేసుకుంటుండడంతో పెద్దగా తనిఖీలు చేపట్టడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం విధించే టార్గెట్లపైనే అధికారులు దృష్టి పెడుతున్నారు తప్ప కల్తీ మద్యం అమ్మకాలపై ప్రత్యేకించి తనిఖీలు చేయకపోవడంతో మద్యం ప్రియుల ఆరోగ్యం గుల్లవుతుంది. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి కల్తీ మద్యం అమ్మకాలను నివారించి, కల్తీకి పాల్పడుతున్న వైన్‌షాపుల లైసెన్సులను రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలి



నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఆమెకు బహిరంగ క్షమాపణ చెప్పాలని మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ వెల్ఫేర్ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డిలు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని సిద్దన్నపేట మార్కెట్ యార్డులో విలేకరులతో మాట్లాడారు. బాధ్యతాయుతమైన ఎంపీ పదవిలో, ఒక పార్టీ అధ్యక్షులుగా ఉండి ఎమ్మెల్సీ కవిత మీద బండి సంజయ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తెలంగాణ సమాజం, మహిళ లోకం సహించదని వారు హెచ్చరించారు. ప్రతిపక్ష పార్టీల మీద కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడి, సెబి లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను ఉసిగొల్పి దుర్వినియోగం చేస్తుందని వారు ఆరోపించారు. కేసులకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు భయపడేది లేదన్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఎన్ని కుట్రలు చేసిన తెలంగాణ సమాజం బీఆర్ఎస్ పార్టీ వెంటే ఉంటుందని ఆయన తెలిపారు.

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అభివృద్ధి

సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా చేస్తుందని తెలిపారు. సొంత జాగ ఉండి ఇల్లు కట్టుకునే వారికి రూ.3 లక్షలు కేటాయించడం అభినందనీయమన్నారు. కేబినెట్ సమావేశంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు బాగున్నాయన్నారు. గృహలక్ష్మి పథకం కింద నాలుగు లక్షల మందికి ఇండ్లు కట్టుకునేందుకు రూ.3 లక్షలు చొప్పున నిధులు కేటాయించారన్నారు. కాశీ, అయ్యప్ప క్షేత్రాలలో తెలంగాణ భక్తులకు వసతి గృహాల నిర్మాణం కోసం నిధులు కేటాయించడం, ఏప్రిల్14న హైదరాబాద్‌లో అంబేద్కర్ భారీ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం హర్షణీయమన్నారు. ఈ సమావేశంలో సొసైటీ చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగు పురేందర్,నాయకులు డాకూరి భాస్కర్ రెడ్డి, వర్దోలు వేణు చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం





నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొమ్మల యాదగిరి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరిలు ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని నర్మెట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బొమ్మల యాదగిరి, దేవులపల్లి యాదగిరిలు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. స్థానిక అంబేద్కర్, బాబు జగజ్జీవన్‌రాం విగ్రహాలకు పులమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను అడ్డం పెట్టుకుని అధికారంలోకి వచ్చిన రాష్ట్రం అప్పుల పాలై అభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు. కేసీఆర్ మాయ మాటలు నమ్మి ఓట్లేసిన పేద ప్రజల జీవితాలు ఆగమైనాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో 2024 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆడబిడ్డల కోసం రూ.500లకే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తుందని పేర్కొన్నారు. రైతులందరికి ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ, స్వంత ఇల్లు లేని ప్రతి అర్హులైన పేదలందరికి రూ.5 లక్షలు ఇవ్వనుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెలికాని యాదగిరి, బాగు శ్రీకాంత్, రాగుల కృష్ణ, సాదుల పవన్,గంధమల్ల యాదగిరి కందికట్ల రాజు, కొమ్మూరి రాజిరెడ్డి, రాజిరెడ్డి,గోపాల్ రెడ్డి,గట్టు కిరణ్, రాంరెడ్డి, మధు, బంగారు నర్సింలు, జాప తిరుపతి, రంజిత్, రాజయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-జగదేవపూర్



గజ్వేల్‌లోని కొత్త మీరా బాయి హాస్పిటల్ సౌజన్యంతో వైద్యులు కొత్త ప్రేమ్ కిషోర్, కొత్త రచనల సహకారంతో గ్రామ సర్పంచ్ లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో అలిరాజపేట్ గ్రామంలో ఉచిత్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు అందరూ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో మొత్తం 120 మంది చికిత్స శిబిరం సేవలు అందుకున్నట్లు తెలిపారు. వారికి ఉచిత పరీక్షలు నిర్వహించి మందులను అందించమన్నారు. ఆసుపత్రి యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది శ్యామ్ సుందర్, నందకిషోర్, స్థానిక వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్వచ్ఛ గ్రామాలు

గంగాపూర్-యూసుఫ్ ఖాన్ పల్లి సర్పంచ్ గడ్డం ప్రసాద్

నవతెలంగాణ-మర్కుక్



బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్వచ్ఛ గ్రామాలుగా రూపుదిద్దుకున్నాయని గంగాపూర్-యూసుఫ్ ఖాన్ పల్లి సర్పంచ్ గడ్డం ప్రసాద్ అన్నారు. ఆదివారం మండలంలోని యూసఫ్ ఖాన్ పల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజల సహకారంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీరాం ధశరథ, గడ్డం నాగరాజు, మల్లేశం కాంట్రాక్టర్ కొండల్ రెడ్డి తదితరులున్నారు.

రావురుకుల పెద్ద చెరువుకు జల హారతి

ఎంపీపీ శ్రీదేవి, జెడ్పీటీసీ శ్రీహరి గౌడ్



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్ : మిషన్ కాకతీయ తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి హరీశ్‌రావు ఆదేశాల మేరకు ఆదివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రావురూకుల గ్రామంలో ఎంపీపీ శ్రీదేవి చంద్రరావు, జెడ్పీటీసీ శ్రీహరి గౌడ్ గ్రామస్తులతో కలిసి పెద్ద చెరువుకు జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలోనే అతిపెద్ద పథకం మిషన్ కాకతీయ (మన ఊరు మన చెరువు) అన్నారు. దీనివల్ల రాష్ట్రంలోని గ్రామాలలోని చెరువులన్నీ పూడిక తీసి నీటిని నిల్వ చేసే సామర్థ్యాన్ని పెంచి కాళేశ్వరం నీటితో గ్రామాలలోని చెరువులన్నీ నీటితో కళకళలాడుతున్నాయన్నారు. దీనితో రైతుల పంట పొలాలు సస్యశ్యామలంగా మారాయన్నారు. రైతును రాజును చేయడమే లక్ష్యంగా కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి కవిత రవీందర్, వైస్ ఎంపీపీ యాదగిరి, ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సంజీవరెడ్డి మాజీ ఎంపీటీసీ రాజయ్య, మహిళలు, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

గజ స్తంభ నిర్మాణంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ పట్టణంలో రెండవ రోజు జరిగిన గజ స్తంభ నిర్మాణంలో గజ్వేల్ మున్సిపల్ అసంతృప్తి కౌన్సిల్ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు. రెండవ రోజు జరిగిన ఉమామహేశ్వర సీతారామ ఉత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. పూజలు, అన్నదాన కార్యక్రమంలో వారు భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు రజిత గౌడ్, లక్ష్మి కిషన్ రెడ్డి, చందన రవీందర్, అల్వాల బాలేష్, సైనా సమీర్, రహీం, గుంటుక శిరీష రాజు, మామిడి విద్య రాణి శ్రీధర్ , అత్తిలి శ్రీనివాస్, శ్యామల మల్లేష్ యాదవ్, మరికంటి వరలక్ష్మి కనకయ్య, తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు. మూడు రోజులపాటు జరిగే ఉమామహేశ్వర సీతారామ విగ్రహ ప్రతిష్ట విజయవంతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. 500 శతాబ్దాల చరిత్ర గల సీతారామ ఉమామహేశ్వర దేవాలయ ప్రతిష్ట ముఖ్యమంత్రి కెసిఆర్ కృషితో తిరిగి పునర్నిర్మానానికి నోచుకుందన్నారు. మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కృషితో దేవాలయం పునర్నిర్మాణం కోసం రూ.5 కోట్లు మంజూరు చేశారన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో కారు దగ్ధం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పట్టణ కేంద్రానికి చెందిన బీజేపి రాష్ట్ర నాయకులు అంబటి బాలేష్ గౌడ్‌కు చెందిన కారులో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైన ఘటన శనివారం అర్ధరాత్రి జరిగింది. దుబ్బాక ఎస్ఐ బత్తుల మహేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుర్తు తెలియని దుండగులు తన కారును తగలబెట్టారని బాలేష్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. విచారణలో భాగంగా కారు పార్కింగ్ నిలిపించిన సమీపంలోని సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించగా శనివారం అర్ధరాత్రి సమయంలో షార్ట్ సర్క్యూట్‌తోనే మంటలు చెలరేగి కారు దగ్ధమైనట్లు ప్రాథమిక విచారణలో తేలిందని ఎస్ఐ మహేందర్ తెలిపారు.

ప్రజా సమస్యలు తెలుసుకున్న శ్రీనివాస్‌రెడ్డి



నవ తెలంగాణ-దౌల్తాబాద్ : మండల పరిధిలోని గోవిందా పూర్ గ్రామంలో శనివారం రాత్రి, దొమ్మాట గ్రామాంలో కొనసాగిన దుబ్బాక ఆత్మగౌరవ యాత్రను దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా 27వ గ్రామంలో గడపగడపకు వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం లో కాంగ్రెస్ టైంలోనే కులాలకు , మతాలకతీతంగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం హయంలో కాంట్రాక్టులకే పెద్ద పీట వేసి సామాన్య జనానికి అప్పుల వర్షం కురిపిస్తున్నారని ఆయన మండిపడ్డారు. మన బతుకులు బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారులకు వస్తేనే అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో దశరథ రెడ్డి పడాల మల్లేశం ఎంపీటీసీ స్వామి ఎంపీటీసీ రాములు బండారు లాలయ్య యాదవ రెడ్డి తోపాటు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు యూత్ సభ్యులు ప్రజలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు నరకం చూపుతున్న రోడ్డు

నిధులు మంజూరైనా ప్రారంభంకాని నిర్మాణం పనులు

నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ప్రజలకు నరకం చూపుతున్న రోడ్డులో పిఎస్ఆర్ గార్డెన్ నుండి వయా మోక్షసాయి మందిరం మీదగా ఎన్టీఆర్ విగ్రహం వరకు కిలోమీటర్ రోడ్డు నిత్యం ప్రజలకు నరకం చూపిస్తోంది. ఈ రోడ్డు గుండెనే ముత్రాజ్ పల్లి, ప్రజ్ఞాపూర్ వెళ్లే ప్రజలు తో పాటు లక్ష్మీ ప్రసన్న నగర్, సిరి క్లీన్ తదితర ప్రాంతంలో నివాసముంటున్న ప్రజలు రాత్రింబవళ్లు ఈ రోడ్డు వెంబడి ప్రయాణిస్తుంటారు. గత 8 సంవత్సరాల నుండి ప్రజలు ఈ రోడ్డు విషయంలో ఇబ్బంది పడుతున్న ప్రభుత్వం పట్టించుకోలేదు. స్థానిక మున్సిపల్ అధికారులు మాత్రం అండర్ డ్రైనేజీ పనులు చేసి వదిలేశారు. చాలా చోట్ల రోడ్డు గుంతలు పడి ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. గతంలో ఈ రోడ్డును రోడ్డు భవనాల శాఖకు అప్పగించేందుకు అధికారులు కొలతలు వేయగా స్థానికంగా ఉన్న రాజకీయ పలుకుబడి ఈ రోడ్డును మున్సిపాలిటీకి మార్పు చేసింది. రోడ్డు భవనాలకు అప్పగిస్తే భవిష్యత్తులో తమ ఇల్లు రోడ్డు విస్తరణలో పోతాయని భావించిన చాలామంది రాజకీయ పలుకుబడి ఉన్నవారు మున్సిపాలిటీ పరిధిలోనే ఉంచాలని పాలకవర్గంపై ఒత్తిడి తీసుకొచ్చారు. రోడ్డుపైనే హరితహారం మొక్క నాటకంతో ప్రస్తుతం చెట్లగా ఎదిగి రోడ్డు మధ్యకు రావడంతో రాకపోకలకు ప్రయాణికులు, నడకదారులు ఇబ్బందులు గురవుతున్నారు. రోడ్డుకి ఇరుపక్కల ఉన్న భూ యజమానులు ప్రహరి గోడలు ఏర్పాటు చేసుకున్నారు. దీంతో ప్రభుత్వం నాటిన హరితహారం మొక్కలు పెరిగి చెట్లగా ఎదిగాయి. గజ్వేల్ ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఈ రోడ్డును రింగురోడ్డుగా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి ఉండడంతో పట్టణం విస్తీర్ణం రోజు రోజుకు పెరగడంతో గజ్వేల్ పట్టణ నడిబొడ్డు నుండి ఐదు కిలోమీటర్ల బయట చుట్టూ 24 కిలోమీటర్ల రింగ్ రోడ్డును ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ చిన్న రోడ్డు విస్తరణ చేయకుండా మున్సిపల్ అధికారులు రోడ్డుకు నిధులు మంజూరు చేశారు. పిఎస్ఆర్ గార్డెన్ నుండి మోక్ష సాయి మందిర్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు కిలోమీటర్ వరకు రోడ్డు ఉంటుందని ఈ రోడ్డుకు రూ 68 లక్షల రూపాయలు ఇటీవల మంజూరు చేశారు. పనులు మాత్రం ప్రారంభం కావడం లేదు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో నెలకొన్న పాలకవర్గం అసంతృప్తి కూడా ఒక కారణమని చెప్పాలి. రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని పలు కాలనీవాసులు, పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తాం



వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తాం. ఈ రోడ్డుకు రూ.68 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ రోడ్డు విషయంలో ప్రజలు ఇబ్బందులు పడ్డది వాస్తవమే, టెండర్లు పూర్తి చేసాం. లక్ష్మీ ప్రసన్న నగర్ లో పూర్తిస్థాయిలో సిసి రోడ్లు నిర్మాణానికి కావలసిన నిధులను ప్రసాదించాం. సుమారు మూడు కోట్ల వరకు అవసరం ఉంటుందని స్పెషల్ అధికారి దృష్టికి తీసుకుపోయాం. నిధులు త్వరలోనే మంజూరు అవుతాయి. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్ రావు కృషితో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి చెందుతుంది.

– భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, 16వార్డు కౌన్సిలర్

ఈపీఎస్ పెన్షన్ దారుల సమస్యలను పరిష్కరించాలి

15 న మెదక్ బస్ డిపో వద్ద రాస్తారోకో
ఎస్ఏసి జిల్లా అధ్యక్షుడు జహీరుద్దీన్

నవతెలంగాణ-మెదక్ రూరల్

ఆర్టీసీ, ఇతర ప్రభుత్వరంగ సంస్థల ఈపీఎస్ పెన్షన్ దారుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమం చేయనున్నట్లు జాతీయ సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు యండి. జహీరుద్దీన్, డిపో అధ్యక్ష కార్యదర్శులు కే.రాజానందం, ఆర్. సిద్దిరాములు తెలిపారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం కాకుండా ఈపీఎఫ్ఓ పేరా నెంబర్ 26(6) నిబంధనలు పెట్టి సభ్యులను అయోమయానికి గురి చేస్తుందని ఆరోపించారు. జిల్లాలో ఇంతవరకు ఈపీఎఫ్ఓ వెబ్ సైట్లు తెరుచుకోవడం లేదని ఆరోపించారు. పెన్షన్‌దారులకు అధిక పెన్షన్ పొందకూడదనే లేని నిబంధనలను పెట్టి అనర్హతకు గురి చేస్తుందన్నారు. నిబంధనలు లేకుండా అందరికీ కనీస పెన్షన్ కరువు భత్యంతో రూ. 7500 లకు పెంచాలని, పెన్షనర్ల భార్యాభర్తలకు ఉచిత వైద్యసౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. నేషనల్ ఎడ్జటేశన్ కమిటి (ఎన్ ఎ సి) కేంద్ర అధ్యక్షులు అశోక్ రావత్ పిలుపు మేరకు ఈపిఎస్ 95 పెన్షన్ దారులందరికి పెన్షన్, డిఏ, వైద్య సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15 న శుక్రవారం ఉదయం 11 గంటలకు మెదక్ బస్ డిపో ఎదుట రాస్తారోకో నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి పెన్షన్ మెంబర్లందరూ హాజరై దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పబ్లిసిటీ కార్యదర్శి యస్.కే.మూర్తి, రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సుబ్బారావ్, డిపో అధ్యక్ష కార్యదర్శులు కే.రాజానందం, ఆర్. సిద్దిరాములు ఉన్నారు.

సాయుధ పోరాట అమరుల సంస్మరణ సభను జయప్రదం చేయండి



సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్

నవతెలంగాణ-చేర్యాల

హుస్నాబాద్ నియోజకవర్గం లోని మహ్మదాపూర్ గుట్టల్లో ఈనెల 14న సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించే సాయిధ పోరాట అమరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ కోరారు. మండల కేంద్రంలో ఆదివారం అశోక్ విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరులు అనభేరి ప్రభాకర్ రావు, సింగిరెడ్డి భూపతి రెడ్డి,మిగతా అమరుల వర్ధంతి సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని అణభేరి ప్రభాకర్ రావు విగ్రహం నుండి మహ్మదాపూర్ గ్రామ గుట్టల వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని, అనంతరం వారి సంస్మరణ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సంస్మరణ సభకు పార్టీ, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అశోక్ వెంట పార్టీ జిల్లా సమితి సభ్యుడు ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు వలబోజు నరసింహాచారి, గజ్జల సురేందర్, ముస్త్యాల శంకరయ్య, సిద్ధిరాం భద్రయ్య ఉన్నారు.

ఘనంగా ముగిసిన శతావధానం

నవ తెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేటలోని శ్రీలలితా చంద్రమౌళీశ్వరస్వామి దేవాదాయ వార్షికోత్సవం సందర్భంగా జరుగుతున్న డాక్టర్ పట్వర్ధన్ శతావధానం ఆదివారం ఘనంగా ముగిసింది. నిషిద్ధాక్షరి, సమస్య, వర్ణన, దత్తపది, ఆశువు, అప్రస్తుతం తదితర అంశాలతో పృచ్ఛకులు అడిగే వాటికి అవధాని పట్వర్ధన్ హృద్యంగా పూరించి అలరించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పండరి రాధాకృష్ణ, అయాచితం నటేశ్వరశర్మ, సింగీతం నరసింహారావు, సరస్వతి రామశర్మ, ఉంద్రాళ్ళ రాజేశం, కంది శంకరయ్య, ఐతా చంద్రయ్య, మాడుగుల మురళీధరశర్మ, వరుకోలు లక్ష్మయ్య, శివకుమారశర్మ, పెందోట వెంకటేశ్వర్లు, శ్రీచరణ్ సాయిదాస్, ,శరత్ బాబు, పవన్, లింగేశ్వరశర్మ, సింగీతం సంధ్యారాణి, మాధవీలత, మానస, హరిణ పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు అదృశ్యం





నవతెలంగాణ-కంది

బీహార్ రాష్ట్రం మహమ్మదాపూర్ గ్రామానికి చెందిన సౌనెలరాం(68) సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని నారాయణరెడ్డి కాలనీలో నివసిస్తూ.. పోతిరెడ్డిపల్లిలోని ఫ్లై ఓవర్ దగ్గర ఎన్‌హెచ్-55 రోడ్డు పక్కన గల ఆ శ్రీనివాస ట్రేడర్స్ షాపులో పని చేస్తున్నాడు. అయితే ఈనెల 10వ తేదీన యధావిధిగా పనికి వెళ్ళాడు. సాయంత్రానికి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో అతని కుటుంబ సభ్యులు రూరల్‌పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే 8712656746,7901148920 నెంబర్‌లకు సమాచారం ఇవ్వాలన్నారు.

మండల కేంద్రంలోని కంది గ్రామానికి చెందిన సత్యమ్మ(70) గ్రామంలోని పాండురంగ స్వామి ఆలయంలో నిద్రకోసమని ఈనెల 8న వెళ్ళింది. తిరిగి ఇంటికి రాకపోవడంతో.. కుటుంబ సభ్యులు చుట్టపక్కల గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో ఆమె కూతురు సంగారెడ్డి రూరల్‌పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సంగారెడ్డి రురల్ ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 8712656746, 7901148908 నెంబర్‌లకు తెలియజేయాలన్నారు.

వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని వీరన్నగూడెం పంచాయతీ పరిధిలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమైనట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలిపారు. కాగా ఈనెల 16(గురువారం)న అగ్నిగుండం, 17(శుక్రవారం)న స్వామివారి కళ్యాణం, 18(శనివారం)న రథోత్సవం, తదితర కార్యక్రమాలు బ్రాహ్మణోత్సవములతో నిర్వహించనున్నట్టు ఆలయ కార్యనిర్మాణ అధికారి ఉప్పల శశిధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి కుమార్ గౌడ్, సర్పంచులు పొన్నబోయిన మమతా వేణు, అలేటి నవీన శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ సురభి నాగేందర్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

కొబ్బరి తురుములోనూ కల్తీ..

రవ్వ పిండి కలిపి విక్రయం



నవతెలంగాణ-మునిపల్లి

ప్రస్తుతమున్న వ్యాపార ప్రపంచంలో ప్రతీది కల్తీ అవుతున్నది. సహజంగా మనం చేసుకునే వంటకాల్లో రుచి, చిక్కదనం కోసం కొబ్బరి తురుము వేస్తూ ఉంటాం. అయితే ఇప్పుడు కొందరు వ్యాపారులు కొబ్బరి తురుమును కూడా కల్తీ చేస్తున్నారు. మార్కెట్లో రెడీమేడ్‌గా దొరుకుతున్న కొబ్బరి తురుములో రవ్వ పిండి కలిపి కల్తీ చేస్తున్నారు. కాగ ఈ విషయాన్ని దుకాణదారుల వద్దకు వెళ్లి అడగ్గా.. రవ్వ వస్తున్న మాట నిజమేనని.. అది పై నుంచే వస్తుందని చెబుతుండడం గమనార్హం. నిత్యం వినియోగించే ఇలాంటి ఆహార పదార్థాల్లో కల్తీలు జరగడం ఆరోగ్యానికే హానికరమని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి



నవతెలంగాణ-రాయపోల్

యువకులందరికీ శరీర ధృఢత్వానికి మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయని సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం రాయపోల్ మండలం వీరానగర్ గ్రామంలో యువకులకు వాలీబాల్ క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువతరానికి చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని మెదడు చురుగ్గా పని చేయాలంటే వ్యాయామ క్రీడలు చాలా ఉపయోగపడతాయన్నారు. ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుండే క్రీడలు చదువు రెండింట్లో కూడా రాణిస్తేనే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు.ఆటలు ఆడేటప్పుడు ఒక జట్టు మీద మరొక జట్టు గెలుపు ఓటముల నైపుణ్యం వల్ల నిజ జీవితంలో సమస్యలు ఎదురైనప్పుడు పరిష్కరించుకునేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. గెలుపు ఓటములు అనేవి సర్వసాధారణమని నేటి ఓటమి రేపటి గెలుపుకు పునాదిగా మలుచుకుని ముందుకు సాగాలని అన్నారు. ఆటల ద్వారా యువతకు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పరి రాజు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

14న ఛలో హైదరాబాద్‌కు తరలిరండి

డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



నవ తెలంగాణ -గజ్వేల్

బీజేపీ పాలనలో దేశ వ్యాప్తంగా దళితులపై పెరుగుతున్న దాడులను నిరసిస్తూ రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వం రంగ సంస్థల పరిరక్షణ కోసం ఈ నెల 14న హైదరాబాదు ఇందిరా పార్కు వద్ద నిర్వహించనున్న మహాధర్నాకు ప్రజలు తరలి రావాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పిలుపు నిచ్చారు. ఆదివారం గజ్వేల్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఛలో హైదరాబాద్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ కేంద్రంలో అర్ఎస్ఎస్ కనుసన్నులలో తొమ్మిదేళ్లుగా కొనసాగుతున్న బీజేపీ పరిపాలనలో దళితులు, మహిళలు, మైనారిటీలపై రెట్టింపు స్థాయిలో దాడులు,దౌర్జన్యాలు అత్యాచారాలు పెరిగాయన్నారు. 2014లో బిజెపి అధికారం లోకి వచ్చినప్పుడు 40,072 దాడులు సంఘటనలు 2021 నాటికి 50,900 లకు పెరిగయన్నారు.ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని నిర్వీర్యం చెస్తున్నాయన్నారు నిందితులకు 41 సిఆర్పి సెక్షన్ కింద స్టేషన్ బెయిల్ ఇస్తూ ప్రత్యేక చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారన్నారు. దేశ వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎస్సీ ,ఎస్టీ కమిషన్ కు చైర్మన్ ను నియమించాలని కోరారు.న్యాయమైన డిమాండ్ ల పరిష్కరించాలని ఈ నెల 14 న ఉదయం 11 గంటలకు ఇందిరా పార్క్ వద్ద జరిగే మహ ధర్నాను విజయవంతం చేయాలని కోరార,ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు పాల్గొన్నారు.

ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తే ఊరుకునేది లేదు

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్



నవ తెలంగాణ - సిద్దిపేట

ఇంటర్మీడియట్, పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు హాల్ టికెట్ల కోసం విద్యార్థులను ఫీజుల విషయంలో వేధిస్తే ఊరుకునేది లేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ అన్నారు. ఆదివారం ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 15న ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయని, అదేవిధంగా ఏప్రిల్ 13న పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు ఉన్నాయని, ఇదే అదునుగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు హాల్ టికెట్ల జారీ విషయంలో విద్యార్థులను ఫీజుల కోసం ఇబ్బందుల గురిచేస్తున్నారని అన్నారు. ఇంటర్మీడియట్ విద్యాసంస్థలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన స్కాలర్షిప్, రీయింబర్స్‌మెంట్ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి తప్ప విద్యార్థులను వేధించడం తప్పన్నారు. అదేవిధంగా ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్లో విద్యాసంవత్సరం చివరి దశ అని విద్యార్థులను ఫీజుల కోసం మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, తీరు మార్చుకోవాలని సూచించారు. విద్యార్థుల నుంచి ఏదైనా సమస్య మా దృష్టికి వస్తే ఆయా విద్యాసంస్థలపై భౌతిక దాడులకు వెనకాడబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగెం మధు, జిల్లా కౌన్సిల్ సభ్యులు సిద్దుల సుమన్, నాయకులు ప్రవీణ్, జనిత్, ఆదిత్య, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

రూ.10 లక్షలతో సీసీరోడ్ల నిర్మాణాలకు భూమిపూజ

నవతెలంగాణ-నారాయణఖేడ్

మండలంలోని చప్ట -కె గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద రూ.10 లక్షలతో ఎస్సి వాడలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం గ్రామానికి చెందిన కప్పిలే మిలటరీ విజయ్ కుమారుడి నామకరణం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగమ్మ సంగప్ప, గ్రామ రైతు కమి టీ అధ్యక్షులు హన్మరెడ్డి, పార్టీ నాయకులు చాకలి పీరాన్న, రాంగొండ, సుధాకర్, తుకారాం, బొంబాయ్ శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకో

నవతెలంగాణ-హత్నూర

బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని.. లేని యెడల తీవ్ర పరిణామాలుంటాయని జాగృతి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దండు ప్రవీణ్ రావు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఆడపడుచు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. కవిత తప్పు చేస్తే చట్టం తన పని తాను చేస్తుందని.. కానీ లేనిపోని ఆరోపణలు చేస్తే తెలంగాణ సమాజం జాగతి చూస్తూ ఊరుకోదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివద్ది పనులు చూస్తూ ఓర్వలేకే ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. ఇది మానుకోవాలన్నారు. తెలంగాణ జాగతి అనుకుంటే ఒక్క బీజేపీ ఎమ్మెల్యే కూడా బయట తిరగబోడని మండిపడ్డారు. ఇప్పటికైనా కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల తెలంగాణ జాగతి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఘనంగా ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మనూర్

మండలంలోని డోవుర్ గ్రామంలో ఆదివారం పొట్టి ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కల్లుగీత జిల్లా ఉపాధ్యక్షులు అంజాగౌడ్.. పొట్టి ప్రవీణ్‌కు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేయించి తినిపించారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతీ ఒక్కరికీ ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. నీకిల్, చందు, నరసింహ గౌడ్, మహేష్ గౌడ్, గణపతి కేవీపీస్, ధనుష్, దినేష్, నాగేష్ పాల్గొన్నారు.

రిపోర్టర్ సోదరుడి వివాహ వేడుకలో పాల్గొన్న సంజీవ రెడ్డి

నవతెలంగాణ-నారాయణాఖేడ్ : మండలంలోని ర్యాకల్ గ్రామానికి చెందిన రిపోర్టర్ భూమయ్య సోదరుడి వివాహ వేడుకలో టీపీసీసీ ఉపాధ్యక్షులు డా.పట్లోల సంజీవ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. భూమయ్య కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రాంరెడ్డి మాజీ ఎంపీటీసీ, ఖేడ్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ ధారం శంకర్ సెట్, శ్రీకాంత్ రెడ్డి, గౌడ్ బి.రాజు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల యాదిలో..

తెలంగాణ అమరవీరుల స్థూప సందర్శన



నవ తెలంగాణ-మిరుదొడ్డి

మిడిదొడ్డి మండలంలోని కొండాపూర్ గ్రామంలో నిర్మించిన తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపాన్ని 1969, మలిదశ తెలంగాణ ఉద్యమకారులు సందర్శించారు. పూలమాలలు వేసి తెలంగాణ విద్యార్థి ఉద్యమ కారులకు జోహార్లు, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు నంది అవార్డు గ్రహీత, రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిద్ధారెడ్డి మాట్లాడుతూ ఈ కొండాపూర్ గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను పోరాటాలను శాశ్వతంగా నిలిచిపోయే విధంగా స్థూపం నిర్మించిన వారిని అభినందించారు. తెలంగాణ ఉద్యమకారుల అమరుల స్థూపాన్ని ఇలాంటి మారుమూల గ్రామంలో నిర్మించడం అనేది గర్వించదగ్గ విషయమన్నారు. ఈ అమరవీరుల స్థూపం తెలంగాణ విద్యార్థి ఉద్యమ అమరుల ప్రతీక అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల పోరాటాలు త్యాగాలను ప్రతి తెలంగాణ పల్లె పల్లెలో నిర్మిస్తే బాగుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన అమరుల త్యాగ ఫలితంగా సిద్ధించిందన్నారు. కనుక కనీసం వారి త్యాగాలను పోరాటాలను ప్రతి పల్లె గుర్తుంచుకునే విధంగా ఇలాంటి స్థూపాలను మరెన్నో తెలంగాణ వ్యాప్తంగా నిర్మించాలని కోరారు. ఈ స్థూపాన్ని చూస్తే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమరులైన నాటి ఉద్యమకారులు, 1969లో పోరాడి మరణించిన ఉద్యమకారులు, మలిదశ ఉద్యమంలో ఆత్మత్యాగం చేసిన ఉద్యమకారుల త్యాగాలు పోరాటాలు గుర్తొస్తున్నాయన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా జేఏసీ చైర్మన్ పాపయ్య, తిరుపతి రెడ్డి, నరసింహారెడ్డి, బిక్షపతి,శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, పెద్దిరాజు, అందే ప్రవీణ్, రాముచందర్ రావ్,యాదగిరి,నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

కరాటే బెల్ట్ గ్రేడ్ ఎగ్జామినేషన్



నవ తెలంగాణ-ములుగు

ములుగు మండలంలోని సింగన్నగూడ గ్రామంలో డైనమిక్ శోటోకన్ కరాటే ఆర్గనైజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడ్ ఎగ్జామినేషన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం క్రీడలను తిలకించి క్రీడాకారులను అభినందించారు. క్రీడాకారులు అందరికీ సర్టిఫికెట్లను, బెల్ట్‌లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలో క్రీడా మైదానాలను ఏర్పాటు చేశారన్నారు, తెలంగాణ రాష్ట్రంలోని యువత విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి క్రీడల్లో ఉత్తమమైన ప్రతిభను ప్రదర్శించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. నేటి పోటీ సమాజంలో సమయాన్ని వృథా చేయకుండా సోషల్ మీడియాకు దూరంగా ఉండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేస్తున్న నోటిఫికేషన్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లావణ్య అంజన్ గౌడ్,జడ్పిటిసి జయమ్మ అర్జున్ గౌడ్, రాష్ట్ర సర్పంచుల వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి, కోకొండ సర్పంచ్ గణేష్, సింగన్న గూడ సర్పంచ్ బాలకృష్ణ శ్రీరాంపూర్ ఉప సర్పంచ్ కనకేష్, ఏఎంసి డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సోషల్ మీడియా నవీన్, టోర్నమెంట్ ఆర్గనైజర్ సాయి కుమార్,సురేష్, క్రీడాకారులు తదితరులున్నారు.

అద్భుత ఘట్టం ఆవిష్కృతం



నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్‌లోని పురాతన శ్రీ సీతారామ ఉమామహేశ్వర దేవాలయం ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా ఆదివారం జంట దేవాలయాలకు 2 ధ్వజ స్తంభాలు ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో మేము సైతం సేవకు అంటూ ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్న వడ్డిస్తున్నారు. అశేష జన వాహిని మధ్యలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న రామాలయం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

రెండోరోజూ మహోత్సవం

గజ్వేల్ లోని పురాతన (రామాలయం) శ్రీ సీతారామ ఉమా మహేశ్వర దేవాలయం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వేడుకలు మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం రెండో రోజు ఉదయం నుంచి వేద పండితులు పురోహితులు వేద మంత్రాలతో ప్రారంభించారు. గోవుకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అల్పాహారం అందజేశారు. విశేష కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. వేద పండితుల మంత్రోచ్చరణతో ఆలయ ప్రాంగణం మారుమోగుతుంది. భక్తి పారవశ్యం చెబుతున్న ప్రజానీకం, కాషాయ జెండాలతో స్వాగత తోరణాలు కలకలాడుతున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ మున్సిపల్ చైర్మన్ భాస్కర్, తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కాల్వ శ్రీధర్, బాల్ కుమార్ శ్రీధర్, పురోహితులు, నందు పంతులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ నియంత పాలనను అంతం చేయండి

మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



నవ తెలంగాణ-కొమురవెల్లి

రాష్ట్రంలో కేసీఆర్ నియంత పాలనను అంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే, టీ పీసీసీ సభ్యుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా కొమురవెల్లి, గౌరయపల్లి, మర్రిముచ్చాల, లెనిన్ నగర్, కిష్టంపేట గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలను కలిసి మాట్లాడారు. ప్రజలందరూ కలిసి కొట్లాడి సాధించుకున్న తెలంగాణను సీఎం కేసీఆర్ అవినీతిమయం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడితే ఇంటికొక ఉద్యోగం ఇస్తామన్న మాట ఏమోగాని అతని ఇంట్లో మాత్రం అందరికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. అవినీతికి పాల్పడితే ఎవరినైనా శిక్షిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు కవిత ఢిల్లీలో లిక్కర్ కుంభకోణానికి పాల్పడితే ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కవిత చేసిన తప్పులను తెలంగాణ ప్రజలకు ఆపాదించడం సరికాదన్నారు. బీఆర్ఎస్ పుణ్యమాని తెలంగాణలో మూడు సీబీఐ కేసులు, ఆరు ఈడీ, ఐటీ దాడులు జరుగుతున్నాయని ఎద్దేవా చేశారు. స్థానికేతరుడైన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ప్రజ సమస్యలు గాలికి వదిలేసి భూకబ్జాలు చేస్తున్నాడన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతులకు ఒకేసారీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి కొమ్ము నర్సింగరావు, మాజీ ఎంపీపీ బుడిగె నర్సింహులు, ఎంపీటీసీలు కవిత, రాజమణి, కనకరాజు, కొయ్యడ శ్రీనివాస్, వల్లాద్రి అంజిరెడ్డి, తురాయి నవీన్ గౌడ్, బుడిగే ఐలేని, పుల్లం భిక్షపతి,జంగని రవి, పంజాల మురళి, దేశయ్య తదితరులు పాల్గొన్నారు.